మంగళూరులో జరిగిన సమావేశానికి హాజరైన ఎంపీ వద్దిరాజు

స్థాయీసంఘం సమావేశానికి వద్దిరాజు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. స్టాండింగ్ కమిటీ అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం మంగళూరులో చైర్మన్ సునీల్ తర్కరే ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పెట్రోలియం, సహజవాయువు ఉత్పత్తులు, వాటి ధరలు, వినియోగదారులకు అందుతున్న సేవలు, డిమాండ్, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayindia

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టి.ఎన్. నం. 25/2025 తేది: 20-06-2025

స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా

PUB/0745

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాల్సిం దిగా కోరబడుతున్నారు. టెండరు వివ రణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps. gov.in**లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించ బడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
75251223	వినైల్ కోటెడ్ అప్‌హోల్‌స్ట్రీ
76251005	మాన్యువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్ ఎలక్ట్రాడ్ సైజ్ 4.00 x 350 ఎంఎం క్లాస్ M2 కోటింగ్ టైప్ IRS M 28-2020 కోడ్ E 19.9 LR 26కు హెవీ కస్ట్రమింగ్ IS 5206-2013 ప్రకారం
29255013A	స్మార్ట్ లోకోమోటివ్ ప్రొపుల్షన్ కిట్ కంప్లీట్ డిజైన్, అభివృద్ధి, సరఫరా, స్థాపన & పనిచేయించుట
54255009	రిపోర్ట్ ప్రింటర్స్ సేకరణ
38252189	బ్రేక్ సిలిండర్ 300 ఎంఎం
38251215	యోక్ పిన్ సపోర్ట్ కొరకు వియర్ ప్లేట్
54255007	WAN పోర్ట్స్‌తో యునిఫైడ్ టిక్కెటింగ్ నెట్‌వర్క్‌లో రూటర్స్
30251322	హెడ్ స్టాక్ అరేంజ్‌మెంట్
6025PT018	వివిధ సైజ్‌ల యొక్క ఎం.ఎస్. బోల్ట్స్ మరియు నట్స్
6025PT009	RDSO DRG T-8751కు HVN లైనర్ సేకరణ
6025PT017	షిమ్స్ ఆఫ్ థిక్‌నెస్ 1.4 ఎంఎం జిఐ కోటెడ్
33251424	సెకండరీ వెర్టికల్ డంపర్
25254616	IOH రిప్లేస్‌మెంట్ కిట్ న్యూ 22 CB లోకో
38252294	D.V.KEO టైప్ 48 ఐటమ్స్ కొరకు POH కిట్
82250089	GTE ZRC (PH'25106) RUXOLITNIB 5 MG ట్యాబ్
82250778C	GTE ZRC (PH'65027) ఇంజెక్షన్ Pembrolizumab 100 MG
56251005A	PVC కేబుల్ 24 కోర్ x1.5 sq.mm

గమనిక: టెండరు తెరచు గడువు తేదీలు 07-07-2025న క్ర.సం.01, 08-07-2025న క్ర.సం.02, 09-07-2025న క్ర.సం. 03& 04, 10-07-2025న క్ర.సం. 05, 11-07-2025న క్ర.సం.06, 14-07-2025న క్ర.సం. 07 & 08, 15-07-2025న క్ర.సం. 09 & 10, 16-07-2025న క్ర.సం. 11, 17-07-2025న క్ర.సం. 12 & 13, 18-07-2025న క్ర.సం. 14, 21-07-2025న క్ర.సం. 15 & 16, 24-07-2025న క్ర.సం. 17.

సవరణ

టెండర్ నోటీసు నం. 23/2025 తేది: 06-06-2025 టెండర్ నం. 82255007 గడువు తేది 09-07-2025. సంక్షిప్త వివరణ: మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్స్ ఒటి రూమ్ నం. 1,2,3 కొలతలు పొడవు: 6630 ఎంఎం, (సుమారు), వెడల్పు: 5250 ఎంఎం (సుమారు), ఎత్తు: 2435 ఎంఎం (ప్రస్తుతమున్న ఎత్తు) (సుమారు) డోర్ సైజ్: (డబుల్ డోర్): ఒక్కొక్క డోర్ 750 ఎంఎం X 2100 ఎంఎం (సుమారు), కారిడార్: పొడవు 16000 ఎంఎం (సుమారు), వెడల్పు: 2440 ఎంఎం (సుమారు), ఎత్తు: 2440 ఎంఎం (సుమారు) మరియు టెండరు తెరుచు తేదిని ప్రస్తుతమున్న దానికి బదులు 16-07-2025 గా చదువుకోగలరు.

పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. **50 లక్షల** కంటే ఎక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి.

వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ దర్శించగలరు.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం. GEM/2025/B/6365533

PUB/0759

దిగువ తెలిపిన పనుల కొరకు కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారుచే 17-07-2025న 17.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. **టెండర్ రిఫరెన్స్ నెం.**GEM/2025/B/6365533, తేది 20-06-2025, **టెండర్ టైటిల్:** గుంటూరు డివిజన్: రెండు సంవత్సరాల కాలానికి అన్ని టిఆర్‌డి డిపోల అధికార పరిధిలో గుంటూర్ డివిజన్‌లో రిలియబిలిటి మెరుగుదల ఐటమ్స్ ఏర్పాటు మరియు ఆటో టెంషనింగ్ డివైస్ కాలానుగతంగా ఓవర్ హాలింగ్ అవుట్‌సోర్సింగ్. **సుమారు విలువ:** రూ.2,70,01,753.15/-, **బయానా:** రూ.2,85,100/-, **టెండర్ ఫారం ధర (వాపసు రాదు):** 0/-,

ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 17-07-2025న 17.00 గం.వరకు.

టెండర్ తెరచు తేదీ సెలవు దినంగా ప్రకటించబడితే తరువాతి పని రోజున టెండర్లు తెరువబడును.

వివరమైన సమాచారం కొరకు 20-06-2025న 17.00 గం.నుండి 17-07-2025 వరకు వెబ్‌సైట్ www.GeM.gov.inకు లాగాన్ అవ్వండి. ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇ-పోర్టల్ **www.ireps.gov.in**లో ప్రచురించబడును.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గుంటూరు

Comml-Hq-SCR-OT Dt 19.06.2025

PUB/0743

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1.**ఇ-టెండర్ నెం.01 Comml-Hq-SCR-OT, పని పేరు:** ఫ్రైట్ బిజినెస్ విస్తరించేందుకు ''దక్షిణ మధ్యరైల్వే''లో ఫ్రైట్ ట్రాఫిక్ రైల్ కో-ఎఫీసిఎంట్ పెంచేందుకు సమగ్ర లాజిస్టిక్స్ ఫ్రైట్ మార్కెట్ స్టడీ నిర్వహించుట మరియు వివరమైన బిజినెస్ ప్లాన్ దాఖలు చేయుట'' కొరకు కన్సల్టెంట్ ఎంపిక. **సుమారు టెండర్ విలువ: రూ. 18902831.82, బిడ్ సెక్యూరిటి: రూ.** 2,44,500/- **పూర్తి చేయు కాలం:** 180 రోజులు, **ఇదే తరహా పనులకు సంబంధించి అర్హతాప్రమాణాలు:** అర్హతప్రమాణాలు మరియు ఎవ్యాల్యూయేషన్ ప్రతిపాదన కొరకు అభ్యర్థన (ఆర్ఎఫ్‌పి) డాక్యుమెంట్ ప్రకారం ఉంటుంది. **బిడ్ ముగింపు తేది:** 11-07-2025న, 12.00 గం.

1) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.

2) టెండర్ నిబంధనలు మరియు ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ ireps.gov.inలో టెండర్ డాక్యుమెంట్స్‌లో లభిస్తాయి, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, పాల్గొనవచ్చును మరియు ఏవేని మార్పులు చేసుకోవచ్చును.

3)కాగోరు టెండర్‌దారులందరూ బిడ్ సెక్యూరిటిని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కోరబడుచున్నారు.

4) టెండర్ నోటీస్ PCCM/SC కమర్షియల్ బ్రాంచి HQ/రైల్ నిలయం 1వ అంతస్తు, సికింద్రాబాద్ వారి కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రదర్శించబడినది, దానిని అన్ని పని రోజుల్లో చూడవచ్చును.

5) ఏ కారణాలు తెలియజేయకుండా టెండర్‌ను రద్దు చేయు హక్కు రైల్వేకు కలదు.

6) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/23/Computerization/OT/2025-26 Dt.20.06.2025

PUB/0747

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకం దారు భారత రాష్ట్రపతి తరపున 18-07-2025న 15.00 గం.వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

1. **ఇ-టెండర్ నెం.**C/E.29/Elec/M/SC/23/కంప్యూటరైజేషన్/OT/2025-26, ఇటెండర్ నెం.E-M-SC-23-OT-2025-26, పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్-SW-I- నెక్స్ట్ జనరేషన్ ఇ-టికెటింగ్ (NGeT) సిస్టమ్ హోస్టింగ్ డిజాస్టర్ రికవరీ సైట్ కొరకు సికింద్రాబాద్ వద్ద ప్రస్తుతమున్న పిఆర్ఎస్ డేటా సెంటర్ SC అప్‌గ్రేడేషన్. SW-II-DRDC సెంటర్-PRS/SC వద్ద ఆటోమెటిక్ ఫైర్ అలార్మ్ మరియు ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ మరియు రొడెంట్ రిపెల్లెంట్ సిస్టమ్ రిప్లేస్‌మెంట్. **టెండర్ విలువ:** రూ.20,50,59,003.52, **బయానా:** రూ. 11,75,300.00, **CTF:** రూ.0.00, **పూర్తి చేయు కాలం:** 6 నెలలు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, మెయింటెనెన్స్/ఎస్‌సి

టెండరు ప్రకటన నం. 30 R1-Mech-EPPFS-SCR-24-25

PUB/0751

దిగువ తెలిపిన టెండరు నెం.కు సంబంధించి, దిగువ తెలిపిన ప్రకారం ముగింపు తేదీన 11:00 గం.ల వరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **Dy.CME/CRS/TPTY** వారు ఇ-టెండర్లు కోరుచున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/సవరించిన బిడ్లను ముగింపు తేది, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. ఏదైనా అందిన అట్టి మాన్యువల్ ఆఫర్ పరిశీలించబడదు.

1, పని వివరణ: టెండరు నెం: 30R1-Mech-EPPFS-SCR-24-25, 12 నెలల కాలానికి ద.మ.రైల్వేలో ఎలక్ట్రో-మాగ్నెటిక్ ప్రెస్సరైజ్డ్ ఫ్లషింగ్ సిస్టమ్ (EPPFS) అప్‌కీపింగ్ కొరకు సమగ్ర నిర్వహణ కాంట్రాక్ట్ (CMC). **సుమారు వ్యయం (రూ.లలో):** 9,32,40,852.48, **బిడ్ సెక్యూరిటీ (రూ.లలో):** 6,16,200/- **పూర్తిచేయు కాలము:** 12 నెలలు,

ముగింపు తేది: 10-07-2025న 11.00 గం. వరకు.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండరు పూర్తి వివరాలు చూచుటకు నోటీసు బోర్డు ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ రిపేర్ షాప్, తిరుపతి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, CRS, తిరుపతి

A0922

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఎక్కడికక్కడ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తాజా రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ.. జిల్లాలు, మండలాలు, గ్రా మాల్లో కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకున్నామని, ప్రభుత్వంపై పోరు కు సిద్ధం కావాలని సూచించారు.

స్థానిక ఎన్నికల్లో తడాఖా చూపుతాం

గర్జించిన నిరుద్యోగలోకం

- నిరుద్యోగులకు కాంగ్రెస్ ద్రోహం
- జీవో 46, 29ను రద్దు చేయాలి
- జాబ్ క్యాలెండర్‌పై క్లారిటీ ఇవ్వాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- రేవంత్‌కు చరమగీతం పాడుతాం
- ఇందిరాపార్కు మహాధర్నాలో నిరుద్యోగుల ఆగ్రహజ్వాల
- ధర్నాకు ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి, సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మద్దతు



ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): విద్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధిచెప్పి తడాఖా చూపుతామని నిరుద్యోగ యువకులు హెచ్చరించారు. నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థి, నిరుద్యోగుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరుద్యోగ యువత చేసిన నినాదాలు మిన్నంటాయి. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, నిరుద్యోగులను నిండా ముంచి, తమ ప్రయోజనాలు మాత్రమే కాపాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయడంపై క్లారిటీ ఇవ్వని సీఎం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిరసనగా త్వరలోనే రాష్ట్రవ్యాప్త పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. జీవో 46ను, జీవో 29ని వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడుతామని హెచ్చరించారు. మహాధర్నాకు బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి, కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్‌తోపాటు పలువురు మద్దతు తెలిపారు. నిరుద్యోగ జేఏసీ నేత నీలం వెంకట్, పృథ్వీ, ప్రసన్న హరికృష్ణ, అశోక్, జనార్దన్, మోతీలాల్‌నాయక్, సంజయ్ నాయక్ సహా నిరుద్యోగులు హాజరయ్యారు.

బీఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్లు

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే నిరుద్యోగుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని మహాధర్నాలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నాయకులు స్పష్టంచేశారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3తోపాటు ఉపాధ్యాయ, పోలీస్ ఉద్యోగాల భర్తీకి బీఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్లు విడుదలయ్యాయని జేఏసీ నాయకులు తెలిపారు.

నిరుద్యోగులతో బీజేపీ ఎమ్మెల్సీకి వాగ్వాదం

'పోలీసు ఉద్యోగాలకు సంబంధించిన జీవో 46 రద్దు గురించి బీజేపీ ఏ స్టాండ్ తీసుకున్నది. ఈ జీవో గురించి బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదు' అని మహాధర్నాకు వచ్చిన ఆ పార్టీ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నిరుద్యోగులు నిలదీశారు. ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా నిరుద్యోగులు సంతృప్తి చెందలేదు. బీజేపీ స్టాండ్ చెప్పాలంటూ గట్టిగా పట్టుబట్టారు. వేదికపై మాట్లాడుతున్న ఆయనను నిరుద్యోగులంతా అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డికి, నిరుద్యోగుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీపై ప్రశ్నలవర్షం కురిపించారు. అక్కడ పరిస్థితి అదుపు తప్పే క్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కబెట్టారు. అనంతరం మధ్యలోనే ఎమ్మెల్సీ అంజిరెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

రేవంత్‌రెడ్డి మాటలు పచ్చి అబద్ధాలు

ఒక్క ఉద్యోగాన్ని సొంతంగా భర్తీ చేయకున్నా, వేలాది ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పుకుంటున్నారు. సీఎం స్థాయిలో అబద్ధాలాడటం భావ్యం కాదు. ఉద్యోగాల కోసం ఇందిరాపార్కు ధర్నాకు వేలాదిగా తరలివచ్చాం. వెంటనే జ్యాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. రేవంత్‌రెడ్డిని కొడంగల్‌లో ఓడించి తీరుతాం.

– నిరుద్యోగి, నల్లగొండ జిల్లా

కాంగ్రెస్‌కు ఓటేసేదే లేదు

వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేసే ప్రసక్తేలేదు. రేవంత్ సర్కార్‌కు బుద్ధి చెప్పి తీరుతం. గత అసెంబ్లీ ఎన్నికల్లో జాబ్ క్యాలెండర్ వేస్తామంటేనే కాంగ్రెస్‌కు ఓట్లేశాం. అధికారంలోకి వచ్చాక 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. మేమంతా ఇందరాపార్కు వద్దకు చేరుకుని ధర్నా చేయాల్సిన అవసరం ఎందుకు వస్తుంది.

– నిరుద్యోగిని, హుజురాబాద్

జాబ్ క్యాలండర్ ఏమైంది?: బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన జాబ్‌క్యాలెండర్ ఏమైందని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉద్యోగాలకు అడ్డంకిగా ఉన్న జీవో 46ను వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. గ్రూప్-1కు సంబంధించిన జీవో 29ని రద్దు చేసి నిరుద్యోగులకు మేలు చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలోనే 50 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పాలకులు మాత్రం తామే ఆ ఉద్యోగాలను ఇచ్చినట్టుగా జబ్బలు చరుచుకుంటున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులు చేస్తున్న పోరాటాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అవి గత సర్కారు నోటిఫికేషన్లు: బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తర్వాత నిరుద్యోగుల కోసం ఇచ్చిన కొత్త నోటిఫికేషన్ ఒక్కటీ కూడా ఇవ్వలేదని, గత సర్కారు ఇచ్చిన నోటిఫికేషన్లనే తాము ఇచ్చినట్టుగా సీఎం అబద్ధాలు వల్లిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మండిపడ్డారు. ఉద్యోగాల భర్తీకోసం నిరుద్యోగుల తరపున బీజేవైఎం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిందని తెలిపారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కూడా ఉద్యోగాల భర్తీ కోసం ధర్నాలు నిర్వహించారని చెప్పారు. ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేసేంత వరకు నిరుద్యోగుల తరపున తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి: సీపీఎం నేత జూలకంటి

నిరుద్యోగులు కోరుతున్నది గొంతెమ్మ కోర్కెలేమీ కాదని, వారు అడుగుతున్న ఉద్యోగాలు భర్తీని ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇస్తానన్న రూ.4,000 భృతిని కూడా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వక పోతే.. కాంగ్రెస్ పాలకులు కూడా రాజకీయ నిరుద్యోగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సిందే: ఎంపీ ఆర్ కృష్ణయ్య

రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టేదే లేదని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తేల్చి చెప్పారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉద్యోగులకు 64 ఏండ్ల వరకు వయోపరిమితి పెంచుతారంటూ ప్రచారం జరుగుతుందని, దాన్ని నిరుద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అందాల పోటీలు, సినిమా వేడుకలకు, ఢిల్లీకి వెళ్లడానికి సమయం దొరుకుతుంది కానీ, నిరుద్యోగుల కోసం ప్రత్యేక సమీక్ష పెట్టడానికి, ఉద్యోగాలు భర్తీ చేయడానికి మాత్రం సీఎం రేవంత్‌రెడ్డికి సమయం లేదా? అని నిలదీశారు. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

గణేశ్ అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజలు

వెలిశాలలో గణేశ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి

మావోయిస్ట్ నేత గణేశ్‌కు కన్నీటి వీడ్కోలు

జయశంకర్ భూపాలపల్లి, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : పోరాటాల పురిటి గడ్డ వెలిశాల ఎరుపెక్కింది. ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ మృతదేహం శుక్రవారం ఉదయం వెలిశాలకు చేరుకోగానే చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, చర్చల ప్రతినిధి అమర్, అరుణోదయ కళాకారుల సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, విప్లవ సంఘం నేతలు గాదె ఇన్నయ్య, చెరుకు సుధాకర్ తదితరులు గణేశ్ భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ప్రజా సంఘాలు, పౌరహక్కుల నేతలు, రాజకీయ నేతలు, విప్లవ కవులు, కళాకారులు గణేశ్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గణేశ్ అంతిమయాత్రకు ఛత్తీస్‌గఢ్, ఒడిశాకు చెందిన మాజీ నక్సలైట్లు, గణేశ్ అభిమానులు, ఉమ్మడి వరంగల్ సహా ఇతర జిల్లాల నుంచి మాజీలు, ప్రజలు హాజరయ్యారు.

చంచల్‌గూడ జైలుకు అవార్డు

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర జైళ్లశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న చంచల్‌గూడ జైలు పెట్రోల్ బంక్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోనే పెట్రోల్ అమ్మకంలో మొదటి స్థానంలో నిలిచింది. 2024-25 సంవత్సరంలో రూ.75 కోట్ల విలువైన 69 లక్షల లీటర్ల పెట్రోల్ అమ్మకాలతో మరోసారి 'ఉత్తమ పెట్రోల్ బంక్' అవార్డు సొంతం చేసుకున్నది. డివిజనల్ సేల్స్ జనరల్ మేనేజర్ సుబ్రతో రాయ్ ఈ అవార్డును జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్‌కు అందజేశారు. పెట్రోల్ అమ్మకాలతో వచ్చిన లాభాలను ఖైదీల సంక్షేమం, జైళ్లశాఖ అభివృద్ధికి ఉపయోగిస్తామని శివకుమార్‌గౌడ్ వెల్లడించారు.

24న పీసీసీ కమిటీల సమావేశం

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యతన 24న పీసీసీ కమిటీల సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 11 గంటలకు పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం, అనంతరం పీసీసీ సలహా కమిటీ సమావేశం జరుగుతాయి. మధ్యాహ్నం తర్వాత నూతనంగా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశాలు జరుగుతాయని, ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పాల్గొంటారని గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

విజయవంతంగా 'యోగా డే'ను నిర్వహించాలి

మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, జూన్ 20 (నమస్తే తెలంగాణ): యోగా డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో శనివారం నిర్వహించనున్న 'ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా' కార్యక్రమ నిర్వహణపై తెలంగాణ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయుష్ అధికారులతో మంత